




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
సోమవారం 14 జులై 2025 పేజీలు 8




## కృష్ణమ్మ తీరాన
# కుంచెతో కోటి భావాలు !

- ఉత్సాహంగా ఫ్లోర్ పెయింటింగ్, డ్రాయింగ్ పోటీలు
- వైబ్రెంట్ విజయవాడకు ఈ అడుగే గొప్ప స్ఫూర్తి
- హరిత బెరం పార్కులో ప్రతి వారం సృజనాత్మక కార్యక్రమాలు
- పర్యాటక ప్రాంతాల్లోనూ వినూత్న కార్యక్రమాలు
- ప్రజలు, పర్యాటకులు పెద్దఎత్తున భాగస్వాములు కావాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జులై 13, మేజర్ న్యూస్ :** జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం హరిత బెరం పార్కు కృష్ణా తీరంలో జరిగిన ఫ్లోర్ పెయింటింగ్, డ్రాయింగ్ పోటీల్లో 300 మందికి పైగా యువత, చిన్నారులు పాల్గొని.. తమ కళా ప్రతిభను ప్రదర్శించారు. స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047, పీ4 (ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం) విధానం, సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్, స్వచ్ఛాంధ్ర, సేవ్ వాటర్, రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్, హరితాంధ్ర అంశాల్లో వేసిన వర్ణ చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తమ చిత్ర కళా నైపుణ్యాన్ని వెలికితీసి ప్రజలను జాగ్రత్మం చేసేలా వేసిన చిత్రాలు, కొత్త శోభను సంతరించుకున్న కృష్ణా తీరం స్ఫూర్తి వైబ్రెంట్ విజయవాడకు తొలి అడుగు అని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. పెయింటింగ్, డ్రాయింగ్ పోటీల్లో కనిపించిన ఉత్సాహంతో విజయవాడ గెలిచిందని.. ఈ విజయం అందించిన ఉత్సాహంతో ప్రతివారం హరిత బెరం పార్కులో సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఫొటోగ్రఫీ, యోగా, స్విమ్మింగ్.. ఇలా వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తామని.. వీటిలో నగర ప్రజలు, పర్యాటకులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. భవానీ ఐలాండ్‌లో బర్డ్స్ ఫొటోగ్రఫీ మిగతా 2లో...





## శ్రీతిరుపతమ్మ దర్శనం
# అగమ్య గోచరం..?

- ట్రాఫిక్ సమస్యను తీర్చే నాధుడే లేడా అని వాపోతున్న భక్తులు?
- ఎక్కడి కెక్కడికి నిలువు దోపిడీకి గురవుతున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి భక్తులకు రక్షణ ఏది?
- సవాలక్ష ప్రశ్నలను ఎదుర్కొంటున్న భక్తుల వాహనాలకు వాహన పార్కింగ్ ఎక్కడ?
- వారు వాహన టోలు వసూలు చేసేది ఎక్కడ?

వివరాలు 2లో

(మొదటిపేజీ తరువాయి)

## కృష్ణమ్మ తీరాన కుంచెతో కోటి భావాలు !



డ్రాయింగ్ పోటీల్లో ఉచ్చహంగా పాల్గొన్న చిన్నారి ఇషికా కృష్ణ

పోటీలు కూడా నిర్వహిస్తామన్నారు. పోటీల్లో గెలుపోటములు సహజమేనని ఈ పోటీల్లో పాల్గొనడమే ప్రధానమని పేర్కొన్నారు. జిల్లాలోని పవిత్ర సంగమం, కొండపల్లి ఖిల్లా, గాంధీహిల్స్ తదితర పర్యాటక ప్రాంతాల్లోనూ వివిధ రకాల థీమ్స్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సెలవు రోజులను చిన్నారులు సద్వినియోగం చేసుకొనేలా వారిలో మంచి ఆలోచనలు వచ్చేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఈ మంచి ఆలోచనల ఆహ్లాదకర వాతావరణం స్వర్ణాంధ్ర @ 2047 లక్ష్యాల సాధనకు ఉపయోగపడతాయన్నారు. కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్-2024 పురస్కారాల్లో విజయవాడ నగరం సూపర్ స్వచ్ఛతా లీగ్ అవార్డును గెలుచుకున్నందుకు నగర ప్రజలకు, నగరపాలక సంస్థ అధికారులు సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం మాట్లాడుతూ చిన్నారులు, యువత పర్యావరణం, జల వనరులు, కాలుష్య దుష్పరిణామాలు తదితర అంశాలపై అవగాహన పెంచుకునేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతివారం వివిధ రకాల ఇతివృత్తాలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడకు సూపర్ స్వచ్ఛతా లీగ్ పురస్కారం లభించడానికి ప్రతిఒక్కరి కృషి కారణమని తెలిపారు.

**పెయింటింగ్, డ్రాయింగ్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం**

పెయింటింగ్, డ్రాయింగ్ పోటీల విజేతలకు కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్ర బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఫ్లోర్ పెయింటింగ్ విభాగంలో సేవ్ వాటర్ పెయింటింగ్‌తో జి.తనూజ మొదటి స్థానంలో నిలిచి రూ. 10 వేల నగదు బహుమతితో పాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందుకుంది. ద్వితీయ బహుమతి (రూ. 7,500)ని పి.యామినీ విశాల, తృతీయ బహుమతి (రూ. 5,000)ను వి.జశ్వంతి, నాలుగో బహుమతి (రూ. 3,000)ని ఎం.సురేష్ పొందారు. ఫ్లోర్ పెయింటింగ్‌లో ఎల్.శ్వేత, పి.రచన, వి.అనురాధ, కె.హవీలా జెన్నీ, బి.రోహితలు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. డ్రాయింగ్ పోటీల్లో ఎంఎస్ వైష్ణవ్య తొలి బహుమతి అందుకోగా రెండు, మూడు, నాలుగో స్థానాల్లో రాహిల్ జయాన్, జి.భాష్యశ్రీ, లక్ష్ జైన్ నిలిచారు. టి.క్రిష్, జి.ఇషికా కృష్ణన్, జి.ఆధ్వి, సాక్షం సుతార్, రామిరెడ్డి జశ్వితలు ప్రోత్సాహక బహుతులు అందుకున్నారు. పోటీలకు కళానిపుణులు పి.చిదంబరేశ్వరరావు, కళాసాగర్, పి.రమేష్, సంతోష్ కుమార్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, ఏపీటీడీసీ డివిజనల్ మేనేజర్ పి.కృష్ణచైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో తరుణ్ కాకాని, జిల్లా టూరిజం అధికారి ఎ.శిల్ప, ఆయుష్ అధికారి డా. రత్నప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ ఛైర్మన్ హారిక పై దాడిని ఖండించిన కడవకొల్లు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** బిసిమహిళ,జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారికపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని నియోజకవర్గ నాయకులు, దివి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహ రావు ఆదివారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో బిసి మహిళ అయిన జెడ్పీ చైర్‌పర్సన్‌కే రక్షణ లేకపోతే.. ఇక సామాన్య మహిళల పరిస్థితి ఏంటని, చంద్రబాబు మీరు బిసి మహిళ లపై చూపించేది కపట ప్రేమ నా అని ప్రశ్నించారు. కేవలం మీరు బిసి లను ఓటు బ్యాంకులానే చూస్తున్నారా? ఆడబిడ్డలపై చేయి వేస్తే అది వాళ్లకి చివరి రోజు అని చంద్రబాబు అన్నారు. మహిళల పై చెయ్యి వేస్తె తాట తీస్తాను అన్న పవన్ కళ్యాణ్ మరి మహిళలపై ఇలా దాడులు జరుగుతుంటే ఎందుకు చూస్తూ ఉన్నారు అని కడవకొల్లు ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళలకి భద్రత కరువైందని మరోసారి తేటతెల్లమైంది న్నారు. మహిళా నేత కారుని చుట్టుముట్టి కర్రలు, కత్తులతో చంపేస్తామని బెదిరించడమేంటి? అక్కడ ఉన్న పోలీసులు చోద్యం చూస్తూ నిల్చొన్నారు చంద్రబాబు ఇకనైనా ఈ కుటిల రాజకీయాలకి స్వస్తి పలకాలి.. లేదంటే తగిన మూల్యం చెల్లించుకోవాలని కడవకొల్లు హెచ్చరించారు.

# శ్రీ తిరుపతమ్మ దర్శనం అగమ్య గోచరం..?

**ట్రాఫిక్ సమస్యను తీర్చే నాధుడే లేడా అని వాపోతున్న భక్తులు?**

**ఎక్కడి కెక్కడికి నిలువు దోపిడీకి గురవుతున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి భక్తులకు రక్షణ ఏది?**

**సవాలక్ష ప్రశ్నలను ఎదుర్కొంటున్న భక్తుల వాహనాలకు వాహన పార్కింగ్ ఎక్కడ?**

**వారు వాహన టోలు వసూలు చేసేది ఎక్కడ?**

**పెనుగంచిప్రోలు, జులై 13, మేజర్ న్యూస్ :** ఆదివారం శుక్రవారం పర్వదినాలు వచ్చాయి అంటే శ్రీ తిరుపతమ్మ అమ్మవారి భక్తుల అగసాట్లు అమ్మవారికే తెలుసు. పోలీస్ స్టేషన్ సెంటర్ నుండి వాహనదారుల బాధలు వర్ణనాతీతం. కారణం అనేకాలు ఇది నిత్యం అమ్మవారి భక్తులకు శాపంగా మారినది. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం ఉన్నప్పుడు ఆలయ అధికారి ఆ ప్రాంతాన్ని సందర్శించారా ఎందుకు సందర్శించరు దీనిపైన ఎందుకు చర్య తీసుకోరు.దీనిపై సరైన ప్రణాళిక ఆలయ పాలకమండలికి గాని,ఆలయ అధికారులకు గాని ప్రణాళిక బద్ధమైన నిర్ణయంతీసుకోకపోవడం వలన భక్తుల పాలిటి శాపంగా మారింది. సుమారు రెండు గంటలపాటు 250 మీటర్లు కారులో వ్యవస్థపడి లోపలికి వస్తే వాహనాలు ఎక్కడ పెట్టాలో తెలియదు వాహన పాతదారులు మాత్రం ముక్కు పిండి వందలాది రూపాయలు వసూలు చేస్తున్న వాటిని పర్యవేక్షించే అధికారే లేడు.ఓ పక్క టోలు వాదుడు మరోపక్క సెల్ ఫోన్ బాదుడు. ఇంకొకపక్క బోర్డు మీద ఒక రేటు బోర్డు లేకుండా అమ్మేది ఒక రేటు.ఇటీవల ఆలయ ఈవో హోటల్ పై పాట నిబంధనల ప్రకారము కాకుండా వేరే అమ్మాడని 2000 రూపాయలు ఫైన్ వేసిన ఈవో ఇప్పుడు బోర్డు తిప్పేసి వారి ఇష్టానుసారంగా అమ్మవారి ఆలయం వద్ద



అమ్ముతున్న కొబ్బరికాయలు,పాలు పొంగళ్ళు,వాహన పూజ సామాగ్రి, పూలు,నిమ్మకాయలు తదితరులుపైన ఎందుకు ఫైన్ వే యటము లేదు. వారికి ఆలయ ఈవో, అధికారులకు లాలుచి ఏమిటి. అంతర్గతంగా మామూలు ముట్టుతున్నాయా అని భక్తులు వాపోతున్నారు.

వాహన పూజ వద్ద అమ్మే ప్రతి వస్తువు పాట దారుడు పాట పాడినప్పుడు ఉన్న వస్తువులే నా అమ్మేది గోపూజ వద్ద అమ్మే వస్తువులు పాటలో ఉన్న వస్తువులే అమ్ముతున్నారా ఆలయ అధికారులు సూచించిన రేట్లకే వారు అమ్ముతున్నారా ఎప్పుడైనా వీరి పర్యవేక్షణ చేశారా వీరి పైన ఎందుకు ఫైన్ వేయటము లేదు అని భక్తులు,ధార్మిక సంస్థలు విమర్శిస్తున్నాయి. వెంటనే అంతర్గతంగా వారు అమ్మే ప్రాంతాలను ఆలయ ఉన్నతాధికారులు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేసి పాటల సమయంలో మీరు ఇచ్చినటువంటి రూల్స్ అండ్ రెగ్యులేషన్ ప్రకారమే వారు అమ్ముతున్నారా ఇతర వస్తువులు అక్కడ అంటగట్టుతున్నారా పర్యవేక్షణ చేసి సంబంధ పాటదారులపై చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రజలు,ధార్మిక సంస్థలు కోరుతున్నాయి.

# తుంగలవారిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఆదివారం మండల పరిధిలోని తుంగల వారిపాలెం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు అద్వర్యం లో సుపరిపాలన ముందు అడుగు లో భాగంగా తుంగల వారిపాలెం గ్రామ ప్రజల సమస్యలు అడిగి తేలుకున్నారు.

ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, గుడివాక శివరావు, ఎస్సీ సెల్ మచచవరపు ఆదినారాయణ, బండే రాఘవ ,విశ్వనాధుని మురళి, యలవర్తి చిన్న ,గరికిపాటి హరిబాబు, శ్రీనివాసరావు బోగిరెడ్డి బుజ్జి, మాజీ సర్పంచ్ దోవారి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**పాత ఎడ్లంక గ్రామంలో...** పాత ఎడ్లంక గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ, కరపత్రాలు రూపంలో పంచి పెట్టారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం,కర్ర సుధాకర్, బండే రాఘవ, పర్చూరు దుర్గాప్రసాద్, షేక్ బాబావాలి, దాసినేని శ్రీనివాసరావు, కటికల బాలా జీ, అడపా శ్రీను, బచ్చు హనుమాన్, కనగాల సత్యంబాబు, కొల్లూరి వాసు, కొక్కిలిగడ్డ సోమేశ్వరరావు, పీత వెంకటేశ్వరరావు, పాలెపు దుర్గారావు, వెంకటేశ్వరరావు, కమ్మిలి సుబ్రహ్మణ్యం, దాసినేని సాంబయ్య, చెన్ను గురు మూర్తి, మైల హరిబాబు, అడప సుబ్బయ్య,, బచ్చు అబ్బాయి పాల్గొన్నారు...

# అమ్మవారికి ఆషాడం సారే సమర్పించిన పోలీస్ కమిషనర్





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో ప్రజలు, పోలీసు కుటుంబాలు ఆనందంగా, సుభిక్షంగా వుండాలని ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసుల ఆద్వర్యంలో విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి చీర, సారెను సమర్పించారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం ముందుగా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు దంపతులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో అనవాయితీ ప్రకారం రావి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి విజయవాడ పశ్చిమ డివిజన్ పరిధిలోని వన్ టౌన్ పోలీసు స్టేషన్ నుండి మేళ తాళాలతో అంగరంగ వైభవంగా బయలుదేరి శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి దేవస్థానంనకు చేరుకొని అమ్మవారికి ఆషాడం సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.ఓ. శ్రీనా నాయక్, దేవస్థాన అధికారులు ఆషాడం సారే తీసుకు వస్తున్న నగర పోలీస్ కమిషనర్‌కి సాదరంగా ఆహ్వానం పలికి వేద పండితుల నడుమ సారే సమర్పణ అనంతరం వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ఆషాడం సారెను సమర్పించడం అనవాయితీగా జరుగుతుంది. పోలీస్ కుటుంబాలు, ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్‌తో పాటు డి.సి.పి.లు ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి, ఎస్.వి.డి. ప్రసాద్, అడిషినల్ డి.సి.పి.లు జి.రామ కృష్ణ, ఏ.వి.ఎల్.ప్రసన్న కుమార్, పశ్చిమ ఎ.సి.పి. ఎన్.ఎస్.వి.కె.దుర్గా రావు, సెంట్రల్ ఏ.సి.పి. కె.దామోదర్ రావు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐ.లు సిబ్బంది, పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# తెలుగు భాష పరిరక్షణకు కోట తోడ్పాటునిచ్చారు



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : తెలుగు భాషా పరిరక్షణకు కోట శ్రీనివాసరావు అసెంబ్లీలో తనకు తోడ్పాటుగా నిలిచారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్మరించుకున్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో కోట శ్రీనివాసరావు సంస్మరణ సభ జరిగింది. కోట శ్రీనివాసరావు చిత్రపటానికి బుద్ధప్రసాద్ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ 1999లో విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా కోట శ్రీనివాసరావు, అవనిగడ్డ ఎమ్మెల్యేగా తాను ఒకేసారి గెలిచి అసెంబ్లీకి వెళ్లినట్లు తెలిపారు. పార్టీలు వేరైనా తమ ఇద్దరి మధ్య భావ సారూప్యత ఉండేదన్నారు. సమస్యలపై అసెంబ్లీలో తన గళం వినిపించే వారన్నారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీకి, జిల్లా అభివృద్ధి ప్రణాళిక సమావేశాలకు కోట శ్రీనివాసరావు క్రమం తప్పకుండా హాజరయ్యే వారన్నారు. ఇటు ప్రజా ప్రతినిధిగా, అటు నటునిగా రాజకీయ, సినీ రంగాలకు విస్తృత సేవ చేసిన గొప్ప వ్యక్తి కోట శ్రీనివాసరావు అని తెలిపారు. ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు తెలుగు భాషను విధిగా బోధించాలని తాను అసెంబ్లీలో అనధికార తీర్మానం ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. సాధారణంగా అనధికార తీర్మానాలు చర్చకు రావని, అయితే తాను ప్రవేశపెట్టిన ఈ తీర్మానం చర్చకు రావడంతో మరో ఎమ్మెల్యే మద్దతు కోసం తాను కోట శ్రీనివాసరావును కోరిన వెంటనే ఆయన వెంటనే అంగీకరించి, చర్చలో పాల్గొన్నారన్నారు. తెలుగు భాషలో బోధన ఆవశ్యకతను, తెలుగు భాష పరిరక్షణ అవసరాన్ని, విద్యార్థి దశలో తెలుగు లేకపోతే జరిగే నష్టాన్ని గురించి అసెంబ్లీలో కోట శ్రీనివాసరావు అద్భుతంగా ప్రసంగించారని స్మరించుకున్నారు. తన అనధికార తీర్మానానికి కోట శ్రీనివాసరావు ఇచ్చిన సంపూర్ణ మద్దతు కారణంగా ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాష పరిరక్షణకు ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. నటునిగా కోట శ్రీనివాసరావు ఎంచుకున్న ప్రతి పాత్రలో పరకాయ ప్రవేశం చేసేవారన్నారు. తమ ఇంటి ముందు వీధిలో ఉంటూ అవనిగడ్డ, కోడూరుల్లో వైద్యునిగా విధులు నిర్వహించిన డాక్టర్ పి.ఆర్.కే శర్మకు కోట శ్రీనివాసరావు బావమరిది అవుతారని, కోట శ్రీనివాసరావు వారి ఇంట్లో ఉంటూ ఇక్కడి హైస్కూలులో ఎస్.ఎస్.ఎల్.సీ చదివినట్లు కోట శ్రీనివాసరావు ప్రతిసారీ తనకు చెప్పే వారని స్మరించుకున్నారు. కోట శ్రీనివాసరావు మృతి తనకు తీరని లోటు అన్నారు. ఆయన మృతికి తన ప్రగాఢ సంతాపం కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు శోభిల ఏడుకొండలు, కూటమి నాయకులు గుడివాడ శివరావు, కమతం నరేష్, రేపల్లె పిచ్చేశ్వరరావు, భోగిరెడ్డి బుజ్జిబాబు, అన్నపరెడ్డి రామదాసు, యలవర్తి నాగ మునీంద్ర రావు (చిన్నా), షేక్ బాబావలీ, పూతబోయిన సీతారత్న సాయిబాబు, దామెర్ల సతీష్, చందన నరసింహారావు, గరికపాటి శ్రీనివాసరావు, కొట్టే విజయ్, కాగిత రామారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

విజయవాడ, మేజర్ న్యూస్ : ఈ నెల 14వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్లో నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## నేడు జిల్లాలో పర్యటించనున్న ఎస్సీ కమిషన్ సభ్యులు

విజయవాడ, మేజర్ న్యూస్ : జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ (నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్) జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు (నేషనల్ కౌన్సిల్ ఫర్ షెడ్యూల్డ్ క్యాస్ట్) వడ్డేపల్లి రాంచందర్ ఈ నెల14వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటలకు నగరంలోని కలెక్టరేట్ లోని ఏపీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో కమిషన్ సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. జిల్లాలో షెడ్యూల్ కులాల జనాభా స్థితిగతులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల లబ్ధి, వారు నివసిస్తున్న ప్రాంతాలలో మౌలిక వసతుల పరిస్థితి, ప్రభుత్వపరంగా వారికి కల్పించిన సౌకర్యాలు, తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై అధికారులతో కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ సమీక్ష నిర్వహించనున్నారు. సమీక్ష సమావేశంలో ఎస్సీ కమిషన్ సభ్యునితో పాటు నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ క్యాస్ట్ (ఎన్సిఎస్సి) డైరెక్టర్ డా.జి.సునీల్ కుమార్ బాబు పాల్గొంటారు.

# జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారికపై దాడి హేయనీయం

### తెలుగుదేశం గుండాల రాళ్లదాడి పరాకాష్ట

### విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకుల ఆగ్రహం



పామర్రు జులై 13 మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక పై గుడివాడలో జరిగిన దాడిని ఖండిస్తూ పామర్రు లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు, ఆ పార్టీకి చెందిన మహిళా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రథమ పౌరురాలు అయిన జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక పై దాడి హేయనీయమని పేర్కొన్నారు. పోలీసుల సమక్షంలోనే దాడికి తెగబడటం దారుణమని, తెలుగుదేశం గుండాల రాళ్ల దాడి పరాకాష్టకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ వర్గానికి చెందిన జిల్లా స్థాయి ప్రజాప్రతినిధిపై ఈ విధమైన దాడి జరగడం అసలు ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా అనే అనుమానం కలుగుతోందన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక జిల్లా పరిషత్ చైర్మన్ కే రక్షణ లేనప్పుడు సామాన్య మహిళలు ఏ విధంగా రోడ్లపై నడవగలుగుతారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏడాదికాలంగా రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైసీపీ శ్రేణులపై వేధింపులు జరుగుతున్నాయని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్లకాలం అధికారంలో ఉండరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, ఇప్పుడు నాటిన మొక్క రేపు మహావృక్షం అవుతుందని, అప్పుడు పర్యవసనాలు కూడా తీవ్రంగానే ఉంటాయని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో బీసీ వర్గాలకు ప్రధానంగా గౌడ కులానికి చెందిన వారికి రక్షణ లేకుండా పోతోందని, కావాలనే వారిపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ జెండా మోసేందుకే గౌడ కులస్తులు పనికి వస్తారని, ఈ విధమైన దాడులు చేయడం హర్షించదగ్గ విషయం కాదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు దీనికి బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ దాడులు ఇలాగే కొనసాగితే రానున్న కాలంలో రాష్ట్రంలోని గౌడ కులస్తులంతా ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. తమ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే జిల్లా పరిషత్ చైర్మన్ హారిక, ఆమె భర్త రాము లను ఫోన్ లో పరామర్శించి ధైర్యంగా ఉండాలని మేమంతా అండగా నిలబడతామని చెప్పారన్నారు. తామంతా కూడా హారిక కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మొవ్వ, పమిడిముక్కల, తోట్లవల్లూరు జడ్పిటిసి సభ్యులు రాజులపాటి పార్వతి, ఏనుగ వెంకటరమణకుమారి, జొన్నల రామమోహనరెడ్డి, మొవ్వ ఎంపీపీ కొండేటి ఇందిర, పామర్రు వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ళ రమాదేవి, పెదముత్తేవి ఎంపీటీసీ సభ్యురాలు ఉప్పలపాటి జ్యోతి, మొవ్వ మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, గౌడ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదు శివరామకృష్ణ, ఉయ్యూరు సిడిసి చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, రాష్ట్ర మున్సిపాలిటీ విభాగం సంయుక్త కార్యదర్శి జంపాన కొండలరావు, మోర్ల రామచంద్రరావు పమిడిముక్కల మాజీ ఎంపీపీ శౌరి వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించగా, నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలకు చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## విలక్షణమైన నటుడు కోట శ్రీనివాసరావు

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : విలక్షణమైన నటుడు కోట శ్రీనివాసరావు అని టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. ఆదివారం స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సినీ నటుడు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కోట శ్రీనివాసరావు సంస్మరణ సభ కార్యక్రమం నిర్వహించారు. కోట చిత్రపటానికి చిట్టిబాబు, నాయకులు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. కోట శ్రీనివాసరావు సినీ రంగానికి చేసిన సేవలు, ఎమ్మెల్యేగా విజయవాడ అభివృద్ధికి చేసిన కృషి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, టీడీపీ టౌన్ అధ్యక్షులు అనపరెడ్డి లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగం బాబూరావు, నాయకులు గుడివాడ శివరావు, చందన నరసింహారావు, యలవర్తి చిన్నా, బదే సుబ్బారావు, కాగిత రామారావు, తోట సురేష్ బాబు, అన్నపరెడ్డి రామదాసు, సిద్దాబత్తిన హరినాథ్ పిరాటి రాంబాబు, చెన్ను బాబూరావు, వల్లపుదాసు మారుతి, జి.వెంకటేశ్వరావు, చెన్ను నాంచారయ్య, నాయినేని నాగేశ్వరావు, ఆది మహేష్ బాబు, ఆది విజయ్, అవనిగడ్డ శివకుమార్, కడప వెంకటేశ్వరరావు, అందే బుజ్జి పాల్గొన్నారు.

## సినీ, రాజకీయ రంగంలో కోట సేవలు చిరస్మరణీయం

### కోట శ్రీనివాసరావు మృతిపై ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సంతాపం

విజయవాడ మేజర్ న్యూస్ : తెలుగు సినీ రంగంలో విలక్షణ నటుడిగా తనదైన ముద్ర వేసుకున్న విజయవాడ ఈస్ట్ మాజీ ఎమ్మెల్యే, పద్మశ్రీ కోట శ్రీనివాసరావు మృతి దురదృష్టకరమే కాదు. తీవ్ర బాధకారం..సినీ రంగంలో ఆయన లేని లోటును ఎవరూ భర్తీ చేయలేరని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఈమేరకు కోట శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలియజేస్తూ ఎంపీ కేశినేని శివనాథ్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు." తెలుగు చలనచిత్ర రంగంలో కోట శ్రీనివాసరావు ఒక ప్రత్యేకతరహా నటుడిగా ప్రేక్షకుల హృదయాల్లో ఎప్పటికీ గుర్తు వుండిపోయే చిరస్మరణీయమైన వ్యక్తి. ఉమ్మడి కృష్ణాజిల్లా కంకిపాడు కి చెందిన కోటకి విజయవాడ తో ప్రత్యేక అనుబంధం వుంది. సినీరంగంలో రాణించిన కోట రాజకీయ రంగంలో కూడా తనదైన ముద్ర వేసుకున్నారు.. 1999లో విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యేగా ప్రజాసేవ చేసి ప్రజానేతగా గుర్తింపు పొందారు. నటుడుగా అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో నంది అవార్డులు పొందారు.నాలుగున్నర దశాబ్దాల పాటు సినీ లోకంలో ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో పలు భాషల్లో 750 సినిమాల్లో నటించి ప్రేక్షకులని అలరించి జాతీయ స్థాయి నటుడిగా గుర్తింపు పొందారు. ఈ క్రమంలో భారత ప్రభుత్వం అందించే పద్మశ్రీ అవార్డ్ పొందటం ఎంతో విశేషం" అంటూ పేర్కొన్నారు.కోట శ్రీనివాసరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ఎంపి కేశినేని శివనాథ్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేయటంతోపాటు కోట మృతికి సంతాపం తెలియపర్చారు.

## పోటుమీద ప్రముఖులు నాగేశ్వరరావు మృతి



ఫైల్ ఫోటో



ఫైల్ ఫోటో

కోడూరు మేజర్ న్యూస్: మండలంలోని పోటుమీద గ్రామ ప్రముఖులు కడవకొల్లు నాగేశ్వరరావు ఆదివారం మృతి చెందారు. ఆయన సుదీర్ఘ కాలం పోటుమీద సర్పంచుగా, సహకార సంఘం అధ్యక్షునిగా గ్రామ అభివృద్ధికి, రైతాంగ అభ్యున్నతికి కృషి చేశారు. స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు అనుచరునిగా, స్వర్గీయ మండలి జనార్దనరావుకు ఆప్త మిత్రునిగా, శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాదుకు మార్గదర్శకులుగా నాగేశ్వరరావు ఉండేవారు. నాగేశ్వరరావు మృతి పట్ల ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, భావదేవరపల్లి గ్రామ సర్పంచ్ మండలి ఉదయభాస్కర్ సంతాపం తెలిపారు.



## 160 మందికి కంటి వైద్య పరీక్షలు



**మొవ్వ (జులై 13) మేజర్ న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొవ్వ మండల శాఖ, రోటరీ క్లబ్ కూచి పూడి వారి సంయుక్త ఆధ్వర్యంలో సమతా శంకర నేత్రాలయం ఉయ్యూరు వారు రవి ప్రకాష్ సిలికానాంధ్ర వైద్యాలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 160 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 48 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు నిర్ధారించి సిఫార్సు చేశారు. ఈ వైద్య శిబిరంలో ఉయ్యూరు సమతా శంకర నేత్రాలయం కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఆదిత్య, పలువురు వైద్య సిబ్బంది వైద్య సేవలందించారు. తొలుత ఈ కంటి వైద్య శిబిరాన్ని కూచిపూడి ఎస్సై కే.ఎన్. విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకట విజయలక్ష్మి, కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ హనుమకుమార్, బి హెచ్‌వి ఎస్ ఆర్ సాయి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొవ్వ మండల శాఖ చైర్మన్ బి. వెంకటేశ్వరరావు, రోటరీ క్లబ్ సభ్యులు రంగావలి, మద్దాల కామేశ్వరరావు, శ్రీనివాసరావు, రామాంజనేయులు, రవిబాబు, కొండవీటి అమరబాలేశ్వరరావు, వెంకటరత్నం, పిఆర్ఓ అనిల్‌తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులు అందించాలి




**మొవ్వ (జులై 13) మేజర్ న్యూస్:** గ్రామాల్లో గల రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ముమ్మరంగా వరి నాట్లు సాగుతున్న తరుణంలో రైతులు, కౌలు రైతులకు ఎరువుల ధరలు ఆకాశానంటు తుంటే ఆందోళన గురవుతున్నారు. ఆయా గ్రామాల్లో గల వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా ఎరువులు విక్రయాలు జరుగుతున్నాయని, కానీ కూచిపూడి సహకార సంఘంలో ఎరువులు విక్రయాలు జరపట్లేదని తద్వారా ఆ సహకార సంఘం పరిధిలోగల కూచిపూడి, బార్లపూడి, యద్దనపూడి, పెదపూడి, భట్లపెనుమర్రు గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. సహకార సంఘాల్లో 50 కిలోల యూరియా బస్తా 250 రూపాయలు ఉండగా ఎరువుల దుకాణాల్లో 320 రూపాయల నుంచి 370 రూపాయలు విక్రయాలు జరుపుతున్నారని అన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఎరువుల దుకాణాల్లో ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్న దుకాణాలపై విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామాల్లో గల రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులను విక్రయించి రైతులను ఆదుకోవాలని శీలం నారాయణరావు కోరారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అన్నదాన పథకానికి భక్తుల విరాళాలు



**జగ్గయ్యపేట, జులై 13, మేజర్ న్యూస్ :** మండలంలోన్ తిరుమలగిరి గ్రామంలో తిరునగరి కొండపై వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకమునకు కోదాడ వాస్తవ్యులు నండూరీ వేద మనోజ్ఞ 25,116 రూపాయలు, నిడుమోలు గ్రామం మొవ్వ మండలం కృష్ణా జిల్లా వారు కుమారి ఎండూరి లిఖిత రమ్య 14,116 రూపాయలు విరాళంగా అందజేసి ఉన్నారు వారికి ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు శేషంగా పూజారి కార్యక్రమాలు నిర్వహించగా, సిబ్బంది శ్రీ స్వామివారి ప్రసాదములు, స్వామి వారి శేష వస్త్రము, అందించారని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి నూతక్కి. వెంకట సాంబశివరావు, ధర్మకర్తల మండల చైర్మన్, సభ్యులు తెలిపారు.

# న్యాబ్ఫిడ్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం



**అమరావతి, జులై 13, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) ట్రాన్సాక్షన్ అడ్వైజరీ సర్వీసుల (టిఏఎస్) కోసం నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ (న్యాబ్ఫిడ్)తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేసింది.స్ట్రాటజిక్ అడ్వైజర్‌గా పనిచేసే ఈ బ్యాంకు, అమరావతి నగర అభివృద్ధి కోసం కీలకమైన విత్తన ప్రణాళిక రూపకల్పనలో ఏపీసీఆర్డీఏకి మార్గనిర్దేశనం చేస్తుంది.ఈ సహకార ఒప్పందంలో భాగంగా, విభిన్న మోడళ్లలో (ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్‌లు – పిపిపి సహా) అమలు చేయదగిన విధానాలను అంచనా వేసి, పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం విత్తీయ వ్యూహాలను రూపొందించేందుకు సహాయం చేస్తుంది. అందుబాటులో ఉన్న భూసంపదల మోనిటైజేషన్ అవకాశాలను పరిశీలించడం, ఆదాయ వనరులను గుర్తించడం వంటి అంశాల్లో కూడా సంస్థ మద్దతు ఇస్తుంది.ఇంకా, వివిధ ప్రాజెక్టులకు అవసరమైన ఫైనాన్షియల్ మోడళ్ల రూపకల్పనలో, సంబంధిత స్టేక్‌హోల్డర్లు, పెట్టుబడిదారులతో నడిచే సమగ్ర సంప్రదింపులకు ఈ సంస్థ ఏపీసీఆర్డీఏకి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా అమరావతి నగర అభివృద్ధికి దీర్ఘకాలిక లక్ష్యాలకనుగుణంగా సమగ్ర విత్తన ప్రణాళిక రూపొందించడమే లక్ష్యం.ఈ సందర్భంగా నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్, మేనేజింగ్ డైరెక్టర్, రాజ్‌కిరణ్ రాయ్. జి మాట్లాడుతూ, " అమరావతి నగరాన్ని ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలన్న ఏపీసీఆర్డీఏ లక్ష్యానికి భాగస్వామిగా ఉండడం మాకు గౌరవంగా ఉంది. మా ట్రాన్సాక్షన్ అడ్వైజరీ సర్వీసుల ద్వారా మేము కొత్త రకమైన ఫైనాన్సింగ్ మోడళ్లను రూపొందించేందుకు కృషి చేస్తాము. ఇది శ్రేణిబద్ధమైన అభివృద్ధి, బలమైన, సేవలపరమైన పట్టణ మౌలిక సదుపాయాల రూపకల్పనలో మేము కలిసికట్టుగా భాగస్వాములమవుతామని ప్రతిబింబిస్తుంది." ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ కమిషనర్ కే. కన్నబాబు మాట్లాడుతూ, " అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధా నిగా అభివృద్ధి చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత. ఈ గ్రీన్‌ఫీల్డ్ నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన విత్తన మూలాలను సమర్థవంతంగా వినియోగించేందుకు నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ తో చేసిన ఒప్పందం ఎంతో ముఖ్యమైన ముందడుగు. ఈ సంస్థకు ఉన్న అనుభవం, నైపుణ్యం ద్వారా, ఏపీసీఆర్డీఏ నాణ్యమైన అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేయగలుగుతుంది."

# వైసీపీ శ్రేణులపై కూటమి దాడులను ఖండించిన జాన్ బెన్నీ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూలై 13 :** శనివారం గుడివాడ పట్టణంలో కే కన్వెన్షన్‌లో జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంను అడ్డుకోవాలని కూటమి నాయకులు దాడులకు దిగడం హేయనీయం అని, దాడులను ఖండిస్తున్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ బెన్నీ లింగం పేర్కొన్నారు. ఆదివారం జాన్ బెన్నీ లిగం విడుదల చేసిన ప్రకటనలో సభకు భారీఎత్తున కృష్ణాజిల్లా నియోజకవర్గ ఇన్చార్జిలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు హాజరవుతున్నారన్న అక్కసుతో, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పోలీసుల సమక్షంలోనే కూటమి నాయకులు వైఎస్సార్ కార్యకర్తలపై దాడి చేస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడాన్ని, కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక వాహనంపై దాడి చేయడంను జాన్ బెన్నీ లింగం తీవ్రంగా ఖండించారు. చుట్టూ రౌడీ మూకలు మారణాయుధాలతో దాడిచేసినా పోలీసులు ఏమాత్రం చెదరగొట్టలేదని, మహిళలకు పెద్దపీట వేస్తామని, మహిళ భద్రతల కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని చెప్పిన హోం మంత్రి ఏమైపోయారన్నారు. ఈరోజున ఒక బీసీ మహిళపై దాడిచేస్తే నోరు మెదపని హోంమంత్రి కేవలం మాటల మంత్రే గాని, ప్రజలకు రక్షణ కల్పించే విషయంలో విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కేస్తుందని జాన్ బెన్నీ పేర్కొన్నారు. 14 నెలల కాలంలో బాబు అండ్ కో ఇచ్చిన హామీలు నెరవేర్చలేని విషయంపై సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల పక్షాన నిలబడితే ఇలా దాడులు చేస్తారా అని ప్రశ్నిస్తూ దాడులు చేసిన వారిని వెంటనే అదుపులో తీసుకోవాలని, లేకుంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని జాన్ బెన్నీ లింగం అన్నారు.

# శ్రీకొండలమ్మను దర్శించుకున్న వేలాది భక్తులు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూలై 13 :** మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం సందర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 20,000 పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శన మునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు. అని ఆలయ కార్య నిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.





# బీసీ మహిళపై దాడి చేయడం నీచమైన చర్య

**ప్రజలకు మంచి చేసి ఉంటే ఎందుకు భయపడుతున్నారు బాబు**

**మీ తప్పులు ఎత్తి చెబుతున్నారని బీసీ మహిళపై దాడులా..?**

**బాబు షూరిటీ రాష్ట్ర ప్రజలకు.. మోసం గ్యారంటీకాదా?**



**పెనుగంచిప్రోలు జులై 13 మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు గ్రామంలో ఆదివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర వైసీపీ మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి మాట్లాడుతూమీరిచ్చిన తప్పుడు వాగ్దానాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ బీసీ మహిళపై దాడులు చేస్తున్న కూటమి ప్రభుత్వం. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి ఎన్నో మోసపూరిత హామీలు చెప్పి అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచిపోయిన ఇంకా ఒక హామీ కూడా నెరవేర్చలేదు.. రాష్ట్ర వైఎస్ఆర్సిపి మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి మీడియాతో మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మన్ బీసీ మహిళపై తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు దాడి చేయడం చాలా నీచమైన చర్య చంద్రబాబు ఆరోజు మీరు ఇచ్చిన హామీలు ఈరోజు నెరవేర్చలేదని బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని జనాలలోకి వివరించడానికి వెళుతున్న బీసీ మహిళపై దాడి చేయడం అమానుషం బీసీల ఓట్లతో గద్దెనెక్కి ఈరోజు బీసీలనే అణగదొక్కాలని చూస్తున్న కూటమి మీరు ఆరోజు ఇచ్చిన హామీలు.వాలంటీర్లకు పదివేల రూపాయలు ఇస్తానని చెప్పి చివరికి వాలంటరీ వ్యవస్థని ఎత్తేసి మోసం చేశారు.. ప్రజలకు ఇంటి వద్దకే రేషన్ అందిస్తున్న రేషన్ వాహనాలు తీసేసి ప్రజలకు ఎన్నో ఇబ్బందులకు గురిచేసి రేషన్ డ్రైవర్లను వారి కడుపు కొట్టారు.. నెలకు ప్రతి మహిళకు 1500 వందల రూపాయలు ఇస్తానని చెప్పారు ఇప్పుడు 14 నెలలు గడుస్తున్న మహిళలకు రావాల్సిన అప్పు 14 నెలలకు 21000 వేల రూపాయలు.. నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు చొప్పున ఇవ్వాల్సిన అప్పు 46 వేల రూపాయలు.. రైతు భరోసా 20వేల రూపాయలు ఇంకా ఇవ్వలేదు ఏరువాక సీజన్ కూడా వెళ్ళిపోతున్నది.. బీసీలకు 50 ఏళ్లకే ఇంఛన్ అన్నావు అ విధంగా బీసీలకు ఇవ్వాల్సిన అప్పు నెలకు నాలుగు వేలు చొప్పున 14 నెలలకు 56 వేల రూపాయలు.. మత్స్యకారులకు పదివేల రూపాయల కాదు 20వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఇవ్వలేదు.. చేనేత కార్మికులకు ఏడాది 24 వేల రూపాయలు ఇవ్వలేదు. టైలర్లకు ఏడాదికి పదివేల రూపాయలు ఇవ్వలేదు. నాయి బ్రాహ్మణులకు. రజకులకు. పదివేల రూపాయలు ఇవ్వలేదు.. వాహన మిత్ర పదివేల రూపాయలు ఇవ్వలేదు.. ఏడాదికి మూడు సిలిండర్లు చెప్పి లక్ష మందికి కూడా ఇవ్వలేదు అది కూడా ఒక్క సిలిండర్ ఇచ్చి రాష్ట్ర ప్రజలకు మోసం చేశారు బాబు ప్రతి ఇంటికి మూడు సిలిండర్ చొప్పున 2500 రూపాయలు బాకీ.. నిరుద్యోగులకు మెగా డీఎస్సీ పేరుతో మోసం. 20 లక్షలు ఉద్యోగాలు చెప్పి ఇంతవరకు ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా ఐదారులక్షల ఉద్యోగాలు తీసేసి వారి కడుపు కొట్టారు బాబు.. మహిళలకు ఉచితబస్సు చెప్పి 14నెలలవుతున్న ఇప్పటికీ మాయ మాటలు చెబుతూనే ఉన్నారు బాబు. అమ్మ ఒడి కార్యక్రమాన్ని తల్లికి వందనమని నామకరణం చేసి 88 లక్షల మంది విద్యార్థులకు అమ్మ ఒడి ఇవ్వవలసి ఉండగా కేవలం 54 లక్షల మందికి ఇచ్చి ఎంత మంది తల్లులకు పిల్లలకు నోరు కొట్టారు. తల్లికి వందనం కాదు తల్లికి పంగనామం. ఇవే కాకుండా ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చి ఈరోజు గడపగడప తిరుగుతున్నారు కూటమి నాయకులు రాష్ట్ర ప్రజలు కూటమి నాయకులను మా అప్పు ఎప్పుడు కడతావని నిలదీయాలి అప్పుడే చంద్రబాబు నాయుడు చెప్పిన పథకాలన్నీ అమలు పరుస్తారు లేదంటే ఇలాగే మోసం చేస్తూ కాలం గడుపుతారు జగన్మోహన్ రెడ్డి పోరాటాలకు తలవంచి మామిడి రైతులకు 250 కోట్లు అన్నాడు అ ఆ డబ్బులు ఇస్తాడో లేదో కూడా తెలియదు. అలాగే ఫీజు రీయింబర్స్మెంట్ కోసం రోడ్డెక్కిన విద్యార్థుల వారికి ఇవ్వవలసిన పెండింగ్లో ఉన్న రూ.6400 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని.. ఈ మోసపూరిత హామీలను ప్రతి వైయస్సార్ కార్యకర్త ఇంటింటికి వివరించనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగానే ఒక బీసీ మహిళ జిల్లా పరిషత్ చైర్మన్ అయినటువంటి నాయకురాలిపై కూటమి నాయకులు దాడి చేస్తారా మీ తప్పుడు మాటలతో రాష్ట్ర ప్రజలను మోసం చేశారు ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కి మీరు చెప్పిన తప్పుడు మాటలను జనాలకు తీసుకు వెళ్తున్నారని హక్కుసతో మా బీసీలపై దాడులు చేస్తారా మీరు ప్రజలకు మంచి చేసి ఉంటే ఎందుకు భయపడుతున్నారు చంద్రబాబు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు మీకు పుట్టగతులు లేకుండా చేసే కాలం దగ్గరకు వచ్చినది అందుకే మీరు ఎగిరెగిరి పడుతున్నారు ఇకనైనా మీ నీచపు సాంప్రదాయాలను మానుకోండిల అని రాష్ట్ర మాజీ వైయస్సార్సీపి బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి కూటమి నాయకులను హెచ్చరించారు..

# ఐదు సహకార సంఘాలకు పాలకవర్గాల నియామకం







**పామర్రు జులై 13 మేజర్ న్యూస్:** పామర్రు మండల పరిధిలోని ఐదు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు పర్సన్ ఇన్చార్జిలతో పాలక వర్గాలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలో మొత్తం 11 సహకార సంఘాలు ఉండగా తొలి విడతగా ఐదు సంఘాలకు మాత్రం పాలకవర్గాలను నియమించారు.

ఐదు సంఘాల్లో నాలుగు సంఘాలు తెలుగుదేశం పార్టీకి, ఒక సంఘం జనసేన పార్టీకి కేటాయించారు. మండల పరిధిలోని కనుమూరు, కొమరవోలు, నిభానుపూడి, నిమ్మలూరు సహకార సంఘాలను తెలుగుదేశం పార్టీకి, ఉండ్రపూడి సహకార సంఘంను జనసేన పార్టీకి కేటాయించి పర్సన్ ఇన్చార్జిలను నియమించారు. ఈ సంఘాలకు చైర్మన్ తో పాటు మరో ఇద్దరు సభ్యులతో త్రిసభ్య కమిటీగా నియమించారు. కనుమూరు సంఘానికి చైర్మన్గా సప్పా వెంకట బసవరావు, సభ్యులుగా దేవినేని నాగేశ్వరరావు, కూనపులి వెంకట సీతాపతిలను, కొమర వోలు సం ఘానికి చైర్మన్గా పొట్లూరి రాజారావు, సభ్యులుగా చేద్రబోయిన రంగారావు, కొమరవోలు వీరరాఘవులు, నిభానుపుడి సంఘానికి చైర్మన్గా తాతినేని అశోక్ చక్రవర్తి, సభ్యులుగా తెనాలి కనకదుర్గారావు అబ్దుల్ రవూఫ్ లను, నిమ్మలూరు సంఘానికి చైర్మన్గా కాట్రగడ్డ రాంబాబు సభ్యులుగా ఆత్మూరి రామకోటేశ్వరరావు మట్ట రజనిలను ఉండరపూడి సంఘం చైర్మన్ కొమ్మనబోయిన హేమ ప్రకాష్ సభ్యులుగా దేవనబోయిన వీర రాఘవయ్య తోట గంగాధరరావు నన్ను నియమిస్తూ ఉత్తర్వులు వెలుపడ్డాయి.




## పామర్రు - కొండిపర్రు రోడ్డుపై డ్రైనేజీ నీరు చేరి ప్రజల అవస్థలు

**పామర్రు జులై 13 మేజర్ న్యూస్ :** పామర్రు నుండి కొండిపర్రు గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారి శిథిలావస్థకు చేరడంతో పాటు డ్రైనేజీ నీరు రోడ్డుపై పారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షం లేకపోయినా డ్రైనేజీ నీరు రోడ్డు మీదకు రావడంతో ఎప్పుడూ ఆ రోడ్డు జలమయమై ఉంటోంది. పామర్రు –గుడివాడ రహదారి నుండి కొండిపర్రుకు వెళ్ళే రోడ్డు ప్రారంభంలోనే(ఆర్చి వద్ద) రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారింది. దీంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పగలు ఎలా ఉన్నా రాత్రి సమయాల్లో ఈ రోడ్డుపై వెళ్లె పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. డ్రైనేజీ నీరు చేరడంతో రోడ్డుపై అపరిశుభ్రత ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. గుడివాడ ప్రధాన రహదారి పక్కన ఉన్న మెయిన్ డ్రైన్ బాగు చేయడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించవచ్చునని గ్రామస్తులు పేర్కొంటున్నారు. డ్రైనేజీ నీటికి తోడు చిన్నపాటి వర్షం కురిసినా వర్షపు నీరు కూడా నిలబడటంతో ఈ రోడ్డు చెరువును తలపిస్తోందని గ్రామస్తులు తెలిపారు.

## సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 14వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక –మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక– మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు.అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు.కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

# గుబ్బల మంగమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న ఎనికేపాడు వైసీపీ నాయకులు



**గన్నవరం, జూలై 13, మేజర్ న్యూస్ :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై కూటమి ప్రభుత్వం కక్షసాధింపులో భాగంగా అక్రమ కేసులు బనాయించి ఫిబ్రవరి 13న విజయవాడ జిల్లా జైలుకు పంపించింది. నియోజకవర్గంలో నిత్యం అందుబాటులో ఉంటూ ఎంతో మంది పేదలకు అండదండగా ఉండే వంశీ జైలుకు వెళ్లడం పై ఆయన అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. జైల్లో ఉండగా పలు మార్లు వంశీ అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గన్నవరం నియోజకవర్గంలో వంశీ అడుగుపెట్టినప్పటి నుండి ఎవరైనా వైద్యం కోసం వస్తే తన సొంత ఖర్చులతో ఎంతో మంది ప్రాణాలు కాపాడిన ఆయన జైల్లో అనారోగ్యానికి గురవ్వడం వైసీపీ నాయకులు, వంశీ అభిమానులు మనసు కలిచివేసింది.వంశీ పై పెట్టిన అక్రమ కేసులు నుండి బయటపడాలని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో బయటకు రావాలని విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు గ్రామ సర్పంచ్ రాచమళ్ళ పూర్ణచంద్రరావుతో పాటు గ్రామ వైసీపీ నాయకులు గుబ్బల మంగమ్మ తల్లికి మొక్కుకున్నారు. 140 రోజులు జైలు శిక్ష అనంతరం బెయిల్ పై వంశీ బయటకు రావడంతో ఆయన అభిమానుల్లో ఆనందం వెల్లువెట్టింది. వంశీ బయటకు వచ్చిన సందర్భంగా ఆదివారం కోనేరు సుబ్బారావు ఆధ్వర్యంలో ఎనికేపాడు సర్పంచ్ పూర్ణచంద్రరావు, గ్రామ వైసీపీ నాయకులు గుబ్బల మంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. వంశీ పూర్తి ఆరోగ్యంతో మళ్ళీ ప్రజా జీవితంలోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని అమ్మవారిని కోరుకున్నట్లు సర్పంచ్ పూర్ణచంద్ర రావు తెలిపారు. మొక్కులు చెల్లించుకున్నవారిలో మోతే సుబ్బారావు, మట్ట క్రాంతి సరోజ్, తోట మునేశ్వరరావు, లుక్క భైరేశ్వరరావు, నకరికంటి నరసింహారావు, సయ్యద్ అమీర్ జానీలు ఉన్నారు.

## జడ్పీ చైర్ పర్సన్ హారిక పై దాడి అమానుషం

**వైసీపీ అభిమాని గౌతమ్**


**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విలువలతో కూడిన రాజకీయం చేస్తూ,ఎప్పుడూ ఎవరిపై వ్యక్తిగత దూషణలు చెయ్యకుండా సౌమ్యురాలుగా పేరున్న కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక పై జరిగిన దాడి అమానుషం అని వైసీపీ అభిమాని బడే గౌతమ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుడివాడలో జరిగిన దాడి ఈ రాష్ట్రం లోని మహిళలపై ముఖ్యంగా మన రాష్ట్రంలోని ప్రజాస్వామ్యం పై జరిగిన దాడిగా పేర్కొంటూ, హారిక పై టీడీపీ, జనసేన గూండాలు జరిపిన దాడిని వైసీపీ నేత గౌతమ్ తీవ్రంగా ఖండించారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నాయకులు సమావేశాలు నిర్వహించి కూటమి ప్రభుత్వ మోసాపూరిత విధానాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తుంటే, ప్రజలకు ప్రభుత్వం చేసే మోసంతో పాటు దగా, కుట్ర, దోపిడి, దౌర్జన్యాలు కూడా అర్థమై ఈ ప్రభుత్వం పట్ల ప్రజలలో వ్యతిరేకత వచ్చేసిందని, ఇచ్చిన మాట తప్పని జగనన్న ప్రభుత్వ పని తీరుకు, నేటి ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారని భావించి ఎప్పటి లాగానే డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపి ప్రజల దృష్టిని దాడులు, ప్రతిదాడుల వైపు మళ్లించాలని చేసే ప్రయత్నంలో భాగమే ఉప్పాల హారిక పై జరిగిన దాడి అని గౌతమ్ తెలిపారు. ఈ రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నాం అని ప్రగల్భాలు చెప్పుకుంటున్న ఈ కూటమి ప్రభుత్వం పోలీసుల సమక్షంలోనే మహిళా నాయకులపై వ్యూహాత్మక దాడులు చేయించటం, ఈ రాష్ట్ర హోమ్ మంత్రిగా ఒక మహిళ ఉండి కూడా జరిగిన దాడిని ఇప్పటి వరకూ ఖండించకపోవటం, నిందితులను అరెస్ట్ చేయించకపోవటం చూస్తుంటే ఈ ప్రభుత్వానికి మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో వారి చిత్త సుద్ధి ఏ పాటిదో అర్థమవుతుందని గౌతమ్ తెలిపారు. టీడీపీ, జనసేన గూండాలు చేస్తున్న దాడుల పట్ల వైసీపీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని కోరుకుంటూ, వైసీపీ కార్యకర్తలు ఎలాంటి ప్రతిదాడులకు పాల్పడకుండా ఈ ప్రభుత్వం పై న్యాయపరమైన పోరాటాలు చెయ్యాలని గౌతమ్ కోరారు.

## జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికపై దాడి సరికాదు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బీసీలను చులకనగా చూస్తున్న కూటమి ప్రభుత్వం పై విరుచుకుపడ్డ పఠాన్ కరిముల్లా ఖాన్ కూటమి ప్రభుత్వం బీసీల ఓట్లతో ఈరోజు అధికారంలో ఉందని గుర్తు తెచ్చుకోవాలీ. అని చంద్రబాబు నాయుడు గుర్తుతెచ్చుకోవాలని బీసీలను చులకలగా చూస్తే ఊరుకునేదే లేదని ఉప్పల హారికకు కూటమి ప్రభుత్వం వెంటనే క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున బీసీ సంఘాల తరుపున ఉద్యమిస్తామని పఠాన్ కరిముల్లా ఖాన్ తెలియజేశారు

## బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న వారిని అదుపులోనికి తీసుకున్న కృష్ణా జిల్లా పోలీసులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో నిఘా పటిష్టం చేసి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నారు కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం. అందులో భాగంగా ఈరోజు అవనిగడ్డ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోదుమూడి సి, లంకమాన్యం గ్రామాలలో డ్రోన్ కెమెరాలతో సెర్చ్ చేయగా బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఇద్దరిని గుర్తించి అవనిగడ్డ పోలీసు వారు వారిని అదుపు లోనికి తీసుకొని, పోలీస్స్టేషన్లో కేసు నమోదు చేశారు.

## అమ్మవారికి వడిమాల, ఆషాడం సారీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక మచిలీపట్నం గొడుగు పేట లో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం నందు అమ్మవారికి వడిమాల, ఆషాడం సారీ తీసుకొని అధిక సంఖ్యలో మహిళలు ఆలయానికి చేరుకున్నారు. లలితా పారాయణము, గోవింద నామాలతో దేవాలయంలో ఆలపించారు తదుపరి అమ్మవారికి వడిమాల, ఆషాడం సారి సమర్పించి హారతులు ఇచ్చారు. భక్తులకు సారి వితరణ చేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.వి గోపాల్‌రావు పర్యవేక్షించారు. ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు.



# రెడ్ బుక్ రాజ్యాంగంతో రాక్షస పాలన సాగిస్తున్నారు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఎస్సీ, బీసీ వ్యతిరేకి చంద్రబాబు మార్గంలోనే ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పయనిస్తూ బీసీ మహిళ అయిన జెడ్పీచైర్ పర్సన్ ఉప్పాల హారికపై దాడి చేయడం హేయమైన చర్యని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ బీసీ మహిళ, విద్యవంతురాలు, వివాదరహితులు అయిన జెడ్పీ ఛైర్మన్ హారిక, పెడన నియోజకవర్గ పార్ట సమన్వయకర్త ఉప్పాల రాముపై టీడీపీ, జనసేన గూండాలు దాడిచేయం ఉన్మాదమైన చర్య అన్నారు.. పోలీసుల ముందే గంటకు పైగా వారిని నిర్భంధించి తీవ్ర భయ భ్రాంతులకు గురిచేశారంటే రాష్ట్రంలో ఎలాంటి పాలన జరుగుతుందో అర్థం అవుతుందన్నారు. రైతాంగ సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పర్యటనలకు విశేష ప్రజాదరణ లభిస్తుండటంతో కూటమి నాయకులు వైఎస్సార్సీపీ నాయకులపై భౌతిక దాడులకు దిగుతున్నారని అన్నారు. ఇలాంటి దాడులకు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భయపడేవారు కాదన్నారు. గతంలో చంద్రబాబు ఎస్సీ, బీసీలను కించపరిచే విధంగా మాట్లాడారని ఆయన మార్గంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత ముందుకెళ్ళి దాడులకు పాల్పడుతున్నారని సింహాద్రి అన్నారు. ఇదే విధానం కొనసాగితే నాలుగేళ్ళు ఉండరని కూటమి ప్రభుత్వం పతనం ప్రారంభమైందని చెప్పారు.

### దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుంటే ఉద్యమం

**ఏపీ గౌడసంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాజులపాటి కళ్యాణి**

జిల్లా ప్రథమ మహిళ అయిన జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారికపై దాడికి పాల్పడిన టీడీపీ, జనసేన గూండాలపై చర్యలు తీసుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ గౌడసంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, చల్లపల్లి జెడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి హెచ్చరించారు. బీసీ మహిళ అనికూడా చూడకుండా పరుష పదజాలంతో దూషించడమే కాకుండా గంటసేపు తీవ్ర భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. కూటమి పాలనలో మహిళలపూ దాడులు పెరిగిపోతున్నాయని, ఈ దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కళ్యాణి డిమాండ్ చేశారు. జెడ్పీ ఛైర్ పర్సన్ ఉప్పాల హారిక, ఉప్పాల రాముపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోడూరు ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జెడ్పీ ఛైర్పర్సన్ ఉప్పాల హారికపై టీడీపీ, జనసేన మూకలు దాడిచేయడం ఉన్మాదమైన చర్యని జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ అన్నారు. మహిళను కన్నీరు పెట్టించిన కూటమి నేతలు రానున్న రోజుల్లో అంతకంతకు అనుభవిస్తారన్నారు. ఈ సమావేశంలో ఏపీ గౌడసంఘం జిల్లా అధ్యక్షుడు రాజులపాటి ప్రసాద్, వైఎస్సార్సీపీ వ్యవసాయ విభాగం రాష్ట్ర కార్యదర్శి కొండవీటి వెంకటనారాయణ, రామచంద్రపురం సర్పంచ్ వాకా రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు రేపల్లె శ్రీనివాసరావు, పంచాయితీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి గాజుల జయగోపాల్, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృధ్వీరాజ్, బీసీ నాయకులు అవనిగడ్డ శ్రీనివాసరావు, జంపాన మురళి, యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ చింతలపూడి బాలుతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఉప్పాల హారిక రాములపై దాడికి పాల్పడిన వారిపై కేసు కట్టి చర్యలు తీసుకోవాలి





### ఎస్పీకి వినతి పత్రం అందజేసిన జడ్పీటీసీలు, ఎంపీపీలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఆర్. గంగాధర్ రావుని కలిసి దాడికి పాల్పడిన వారిపై కేసు కట్టి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసిన ఉమ్మడి కృష్ణ వైసిపి జడ్పిటిసి, ఎంపీపిలు కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక రాము దంపతుల పై గుడివాడలో నిన్న జరిగిన దాడికి పాల్పడిన వారి పై విచారణ జరిపి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఒక బీసీ మహిళ పై అనుచిత వ్యాఖ్య లు చేశారనీ, భౌతికంగా దాడి చేయడానికి ప్రయత్నం చేసారని, ఆమె వాహ నంను ధ్వసం చేసారనీ, కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ మండిపడ్డారు. మహిళా హోం మినిస్టర్ అయ్యుండి కూడా ఇప్పటి వరకు జరిగిన ఘటన పై ఇప్పటి వరకు స్పందించకపోవడం బాధాకర మన్నారు. తక్షణం ఆమెకు తగిన న్యాయం జరగకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని తెలియ చేశారు.

## వ్యవసాయంలో నష్టం రావడంతో అప్పులు తీర్చలేక గడ్డి మందు తాగి రైతు ఆత్మహత్య



**పెదపారుపూడి జులై 13 మేజర్ న్యూస్:** అప్పులు చేసి వ్యవసాయం చేసిన ఓ రైతు అప్పుల తీరే మార్గం లేక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పెదపారుపూడి మండల పరిధిలోని మోపర్రు గ్రామంలో చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాగినేని అనిల్ అనే రైతు వ్యవసాయంలో నష్టం రావడంతో అప్పులు తీర్చే మార్గం లేక ఈనె ల 8వ తేదీన కలుపు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. గమనిం చిన కుటుంబ సభ్యులు హుటాహుటిన గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం అక్కడినుండి గన్నవరం సిద్ధార్థ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం అనిల్ మృతి చెందాడు. దీనిపై పెదపారుపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాలుడు అదృశ్యంపై కేసు నమోదు



**తోట్లవల్లూరు జూలై 13 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రొయ్యూరు గ్రామంలో 10 సంవత్సరాల వయసు కలిగిన బాలుడు అదృశ్యమైనట్లు పమిడి ముక్కల సీఐ వి.చిట్టిబాబు తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం రొయ్యూరు గ్రామానికి చెందిన పడమటి దుర్గా శ్రీనివాసరావు కుమారుడు నితీష్ (10) ఈనెల 12వ తేదీ శనివారం సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో ఇంటిముందు ఆడుకుంటూ అదృశ్యమయ్యాడు. ఇంటి సమీపంలో కరకట్ట వెంబడి కెఇబి కెనాల్ కాలువ ఉండటంతో కాలువలో పడే ప్రమాదం ఉందని అనుమానిస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా ఈ బాలుని ఆచూకీ తెలిసినట్లయితే తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్సై 9440627050, పమిడిముక్కల సీఐ 9440627046, బాలుని తండ్రి 9948229154 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాల్సిందిగా సిఐ చిట్టిబాబు కోరారు.

## జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక పై దాడిని ఖండిస్తున్న జడ్పిటిసి యాదవ రెడ్డి సత్యనారాయణ



**కోడూరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ బీసీ మహిళ ఉప్పాల హారిక కారు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. అని కోడూరు మండలం జడ్పిటిసి యాదవ రెడ్డి సత్యనారాయణ సత్యనారాయణ అన్నారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బాబు షూరిటీ మోసం గ్యారెంటీ, కార్యక్రమంలో పాల్గొనడానికి గుడివాడ వస్తున్న, జడ్పీ చైర్ పర్సన్ ఉప్పల హారిక వాహనాన్ని టిడిపి జనసేన పార్టీ నేతలు గుడివాడలో చుట్టముట్టి ఒక బీసీ మహిళని కూడా చూడకుండా దాడి చేయడం అత్యంత హేమమైన పని అని కోడూరు మండలం జడ్పీటీసీ యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సత్యనారాయణ పోటు మీద వైసిపి నాయకులు ముప్పాళ్ళ వెంకటేశ్వరరావు పెడనలో జప్తి చైర్ పర్సన్ పుప్పాల హారికను పరామర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొనడానికి గుడివాడ వస్తున్న కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక వాహనాన్ని టీడీపీ, జనసేన పార్టీల నేతలు గుడివాడలో చుట్టుముట్టి ఒక బీసీ మహిళ అని కూడా చూడకుండా దాడి చేయడం అత్యంత హేయమైన పని అని కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, పోటుమీద గ్రామ వైసిపి నాయకులు ఉప్పల వెంకటేశ్వరరావు, పెడనలో జడ్పీ చైర్ పర్సన్ ఉప్పల హారికను పరామర్శించారు.

# పేర్ని, కైలేతో పాటు పలువురిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




పామర్రు జులై 13 మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన పామర్రు లోని ఆరేపల్లి కళ్యాణ మండపంలో నిర్వహించిన బాబు షూరిటీ- మోసం గ్యారంటీ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రసంగించారని పామర్రు పోలీస్ స్టేషన్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య (నాని), రాత్రి సమయాల్లో హత్యలు చేసి ఉదయం ఏమీ తెలియనట్లుగా వెళ్లి దండలు వేయాలని, చీకట్లో కన్ను కొడితే అన్ని అయిపోవాలని, హత్యలు చేసి తిరిగి అధికారంలోకి రావాలని వైసిపి నాయకులు, కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రసంగం చేశారని అ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఇరువు వర్గాల నడుమ ఉద్రిక్తతలు పెరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగే విధంగా ఆయన ప్రసంగం ఉందని పేర్కొన్నారు. దీనిపై పేర్ని వెంకట్రామయ్య(నాని), ఆయన ప్రసంగానికి పక్కనే ఉండి సహకారం అందించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్, కళ్యాణ మండపం నిర్వాహకులు, ఈ కార్యక్రమ నిర్వాహక బాధ్యతలు చేపట్టిన మండల పరిషత్ వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ళ రమాదేవి, పార్టీ నాయకులు పెయ్యల రాజు, దేవిరెడ్డి బాల వెంకటరెడ్డి లపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన చాట్ల రమేష్ పోలీసులకు ఈ ఫిర్యాదును అందించారు. సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.శుభాకర్ కు ఫిర్యాదును చాట్ల రమేష్ అందించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ తో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మీదాసు, తెలుగుదేశం పార్టీ నాయకులు మండపాక శంకర్ బాబు, వీరంకి వెంకటేశ్వరరావు, పరసా సుబ్రహ్మణ్యం కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం శ్రీసీతారామాలయంలో సీతాదేవికి ఆషాడసారె సమర్పించిన భక్తులు

### వైభవంగా అమ్మవార్లకు ఆషాడ సారె





**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి, లక్ష్మీపురం గ్రామా ల్లో అమ్మవార్లకు ఆషాడ సారె కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. లక్ష్మీపురం గౌడ పాలెంలోని శ్రీసీతారామాలయంలో సీతమ్మవారికి భక్తులు సారె సమర్పించారు. చల్లపల్లి గౌడపాలెంకు చెందిన వేములవారి ఆడపడుచులు శ్రీ వేముల వారి అంకమ్మ తల్లికి ఆషాడసారె సమర్పించారు. మహిళలే కాకుండా ఇంటిపెద్దలు, కుటుంబ సభ్యులందరూ చల్లపల్లి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి గ్రామదేవత శ్రీసంపటాలమ్మ తల్లికి పసుపు కుంకుమలు సమర్పించి అనంతరం అం కమ్మతల్లికి సారె సమర్పించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాలతో భారీ ఊరేగింపుగా ఆషాడ సారెను తీసుకువెళ్లారు. వేముల ఇంటి పెద్దలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చిన లంకమ్మ తల్లి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజల్లుతున్న అవనిగడ్డ గ్రామ దేవత శ్రీ లంకమ్మ అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరించారు. ఆదివారం ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శాకంబరీ దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో పలు ప్రాంతాల నుండి భక్తులు ఘటం విందులు మొక్కుబడులు తీర్చుకోవడానికి తరలివచ్చారు. మూడవ వార్డుకు చెందిన మహిళలు ఆషాడ మాసపు సారెను అమ్మవారికి సమర్పించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి. శ్రీనివాసరావు (వాసు ). భక్తులు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**పమిడిముక్కల జూలై 13 మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన పమిడిముక్కల పోలీస్ స్టేషన్ పరిధిలోని గురజాడ గ్రామం వద్ద మచిలీపట్నం- విజయవాడ జాతీయ రహదారిపై ఆదివారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం మొవ్వ మండలం కారకంపాడు గ్రామానికి చెందిన అంగడాల ఓంకారేశ్వరరావు (45) స్వగ్రామం నుండి ద్విచక్రవాహనంపై వీరవల్లి వెళుతుండగా అతివేగంగా వచ్చిన కారు ఢీకొనటంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓంకారేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పమిడిముక్కల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై బి.శ్రీను తెలిపారు.

## హారిక దంపతలను పరామర్శించిన వైసీపీ నేతలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆదివారం పెడన మండలం, కొత్తూరు గ్రామం లోని స్వర్గీయ ఉప్పాల రాంప్రసాద్ నివాసం వద్ద పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఉప్పాల రాము వారి సతీమణి కృష్ణాజిల్లా చైర్ పర్సన్ ఉప్పాల హారిక రాముని పరామర్శించారు. అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు, ఎమ్మెల్సీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశీల రఘురాం, గుడివాడ నియోజకవర్గం పార్టీ సీనియర్ నాయకులు దక్కుపాటి శశిభూషణ్ అవనిగడ్డ జడ్పీటీసీ కృష్ణాజిల్లా వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి), పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సారె సమర్పణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ శివారు కొత్తపేటలో వేంచేసి ఉన్న భూపతి వారి ఇలవేల్పు రేణుకా మావురమ్మ అ మ్మ వా రి కి ఆషాడమాసపు సారెను భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఆదివారం ఉదయం గ్రామస్తులు సామూహికంగా అమ్మవారి ఆలయము నుండి ఊరేగింపుగా పోతురాజు చెట్టు వద్దకు వెళ్లి స్వామివారికి మొక్కుబడులు తీర్చుకొని తిరిగి రేణుకమావురమ్మ అమ్మవారి ఆలయం వద్దకు వచ్చి అమ్మవారి నామస్మరణతో ఆషాడ మాస సారెను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు సహస్ర నామ పారాయణము చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు భూపతి నాంచారయ్య తదితరులు భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలగకుండా పర్యవేక్షించారు..

## ఏఎంసీ వైస్ చైర్మన్ వీరబాబును సత్కరించిన వీర మహిళలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా ఎంపికైన జనసేన పార్టీ సేవకుడు రాజనాల వీర బాబుకు మహిళా నేతలు చిరు సత్కారం చేశారు. ఆదివారం రాజనాల వీరబాబును మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా నేతలు అభినందనలు తెలిపి శాలువా పూలమాలలతో సత్కరించారు. శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ సూచనల మేరకు క్రియాశీలక కార్యకర్తగా అవనిగడ్డ టౌన్ జనసేన పార్టీ అధ్యక్షుడుగా పనిచేస్తున్న వీరబాబు వీరబాబు కూటమి నాయకులు కార్యకర్తలు మన్ననలు పొంది అవనిగడ్డమార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్గా నియమితులైన రాజనాల వీరబాబుకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకురాలు మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ ఆస్పత్రి అభివృద్ధికమిటీ సభ్యురాలు కృష్ణకుమారి, విశ్వనాథపల్లి పాప, శాంతిలు పాల్గొన్నారు.

## ఉప్పాల హారిక కారుపై టీడీపీ, జనసేన గుండాలా ఉన్మాద దాడి



**పెనుగంచిప్రోలు, జులై 13,మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొనడానికి గుడివాడ వస్తున్న జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక వాహనాన్ని టీడీపీ, జనసేన పార్టీల గూండాలు గుడివాడలో చుట్టుముట్టి ఒక బీసీ మహిళ అని కూడా చూడకుండా దాడి చేయడం రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏరకంగా ఉన్నాయో చెప్పకనే చెబుతుంది. ఉప్పాల హారిక దంపతుల వాహనం పై దాడి చేసి, కారు అద్దాలు ధ్వంసం చేసి, వారి దంపతులపై హత్యాయత్నాన్ని చేయబోయిన వారిపై దళిత వర్గాల తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్రంలో శాంతి భద్రతలకు తీవ్ర విఘాతం జరుగుతుంది. రాజ్యాంగబద్ధంగా ఒక గౌరవప్రదమైన పదవిలో ఉన్న ఒక జడ్పీ చైర్ పర్సన్ ప్రాణానికి ఈ రాష్ట్రములో రక్షణ లేకపోతే సామాన్య మానవుడి పరిస్థితి ఏంటి? రోజురోజుకు రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షిణించి పోతున్నాయి. ఈ సంఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యాముల్ డిమాండ్ చేశారు.

## జడ్పీ చైర్ పర్సన్ పై దాడి అత్యంత బాధకరం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక, భర్త రాముపై కూటమి నేతలు చేసిన దాడి అత్యంత బాధకరమని వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రటరీ చెన్ను రంగారావు పేర్కొన్నా రు. ఆదివారం చల్లపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన వైసీపీ నాయకులతో కలసి మాట్లాడారు. గౌర సామాజిక వర్గానికి చెందిన ఒక బీసీ మహిళపై దాడి చేయటం హేయమైన చర్య అన్నారు. ఏలాంటి వివాదాలకు వెళ్లకుండా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే జడ్పీ చైర్మన్ హారిక కారు అద్దాలు పగలగొట్టి దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాడే వారిపై దాడులకు పాల్పడటం బాధ కలిగించిందన్నారు. కూటమి పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ప్రజాస్వామ్యయుతంగా సమస్యలపై పోరాడే హక్కు మహిళలకు లేదా అని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ బీసీ విభాగం నాయకులు ఉప్పల ఉమహేశ్వరరావు, ఉప్పల కృష్ణ కాంత్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు పరాన్ కరీముల్లా ఖాన్, నాయకులు ఈశ్వర సీతారామయ్య, ఉప్పల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రజల ఆనందంగా ఉన్నారు



**నందిగామ, జులై 12, మేజర్ న్యూస్:** గుడిమెట్ల గ్రామములో సుపరిపాలనలో తొలిఅడుగు డోర్ టు డోర్ ప్రచారం కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు కరపత్రాన్ని అందజేసి సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తన సాధ్యమని, త్వరలో వేదాద్రి ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మేకల సుధాకర్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొందల రామకృష్ణ, జిల్లా మైనారిటీ సెల్ ఉపాద్యాక్షులు, షేక్ సైదా, గుడి మెట్ల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతకాయల నరసింహారావు, యూనిట్ ఇన్చార్జ్ మందడపు అప్పారావు,ఆల రామారావు, మీసాల వెంకటే శ్వరరావు, రామయ్య, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ కోటాలో త్రిపుల్ ఐటిలో ప్రవేశానికి అర్హత

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ రెండవ విడత ఫలితాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కేటగిరీలో బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి హైస్కూల్ విద్యార్థిని బళ్లా తులసిప్రియ ఒంగోలు క్యాంపసికి ఎంపికైనట్లు పురిటిగడ్డ జడ్పీహైస్కూల్ ప్లస్ తెలుగు అధ్యాపకురాలు ఓలేటి ఉమాసరస్వతి తెలిపారు. పెదతుమ్మిడి పాఠశాలలో పనిచేసిన సమయంలో స్కౌట్స్ గైడ్స్ టీచర్గా పనిచేసిన ఉమాసరస్వతి తులసిప్రియను ప్రతిష్టాత్మక నేషనల్ జంబోరి క్యాంపికి తీసుకువెళ్లటం, పురిటిగడ్డకు బదిలీపై వచ్చిన తర్వాత సైతం రాజ్యపురస్కార్ సర్టిఫికెట్ బహూకరణకు తీసుకువెళ్లటంతోపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ యాక్టివిటీస్ పట్ల ఆ విద్యార్థులను ప్రోత్సహించారు. తులసిప్రియకు త్రిపుల్ ఐటి సీటు స్కౌట్స్ అండ్ గైడ్స్ కేటగిరీలో రావటం పట్ల గైడ్ టీచర్ ఉమాసరస్వతి, స్టేట్ సెక్రటరీ రజియా, స్కౌట్స్ అండ్ గైడ్స్ డిస్ట్రిక్ట్ కమీషనర్ విజయలక్ష్మి, జాయింట్ సెక్రటరీ లలిత్మాహన్, సు భాషిణి, ఏఎస్వీ సి.భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థినికి అభినందనలు తెలి పారు.

### సూర్య సత్య చారిటబుల్ ట్రస్ట్ సేవలు వినియోగించుకున్న

# విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి



**విదేశాల్లో ఉంటూ స్వదేశానికి నిస్వార్థంగా సేవలందిస్తున్న వ్యక్తి రాజగిరి చంద్రశేఖరరావు(చంద్ర)**

**జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కే యల్ రావు నగర్‌లో సూర్య సత్య చారిటబుల్ ట్రస్ట్ 10వ వార్షికోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులకు స్కాలర్ షిపులు, వృద్ధులకు దుప్పట్లు, చీరలు, దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్ హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా కేబీఎన్ కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వంగల నారాయణ రావు, ఆంధ్రప్రదేశ్ నగరాల సంఘం పూర్వ అధ్యక్షులు బాయన వెంకట రావు హాజరయ్యారు. అనంతరం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ మాట్లాడుతూ ట్రస్ట్ డైరెక్టర్ రాజగిరి భాస్కరరావు,, ట్రస్ట్ ఫౌండర్స్ రాజగిరి చంద్రశేఖర రావు, రాజగిరి శ్రీనివాసరావు, రాజగిరి పవన్ కుమార్ విదేశాల్లో ఉంటూ వారి సంపాదనలో కొంత భాగం స్వదేశంలో ఉన్న పేదల అభ్యున్నతికి ఖర్చు చేయాలని సంకల్పించడం గొప్ప విషయం అన్నారు. పేద ప్రజల కోసం ఉచిత వైద్య సేవలతోపాటు ఉచితంగా మందులు పంపిణీ, పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, అనాథ బాలలకు విద్యా విధానం వంటి సేవలతో పాటు ప్రతి ఏటా వేసవిలో చలివేంద్రం, మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ధార్మిక సేవలో భాగంగా శ్రీ సాయిబాబా సత్సంగ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం చేస్తూ వస్తున్నారు.

కరోనా మహమ్మారి విచుచుకుపడిన సమయంలో నిరుపేద కుటుంబాలకి అండగా నలిచి ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో పలు నియోజకవర్గాల్లో కిట్లు పంపిణీ చేశారని తెలిపారు. విజయవాడను వరదలు ముంచెత్తిన సమయంలో కూడా వరద బాధితులకి తమవంతు అండగా నిలిచారని చెప్పారు. రాజగిరి చంద్రశేఖర రావు(చంద్ర) వంటి నిస్వార్థమైన వ్యక్తి సమాజానికి చేస్తున్న సేవలను అభినందించారు. సూర్య సత్య చారిటబుల్ ట్రస్ ద్వారా సాయం పొందిన విద్యార్థులు భవిష్యత్తులో మరొకరికి సాయం చేసే స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.


## పేటలో ఘనంగా శ్రీరాం ధనుంజయ (చినబాబు) జన్మదిన వేడుకలు

- **ఆయన పేరుతో అభిమానులు వివిధ సేవా కార్యక్రమాలు**
- **ఉచిత అన్నదాన కార్యక్రమాలతో తమ అభిమానాన్ని చాటుకున్న అభిమానులు**
- **నిరంతరం ప్రజా క్షేత్రంలో చినబాబు జీవితం**
- **పేటలో రంగుల మయంగా మారిన చినబాబు జన్మదిన వేడుకల ఫ్లెక్సీలు**



**జగ్గయ్యపేట జులై 13 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట నియోజకవర్గ యువ నాయకుడు తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ కు ప్రియమైన ఇష్టమైన తమ్ముడు రాజకీయ వ్యూహకర్త గెలుపు ఓటములను శాసించే నాయకుడు తను పేరు ధనుంజయ అయినప్పటికీ తమ తల్లిదండ్రులకు చిన్న కుమారుడుగా పుట్టి చినబాబు అని ముద్దు పేరుతో పిలువబడిన నాయకుడు అందరి నోట చినబాబు అని పిలవబడే నాయకుడు పేరుగాంచిన ప్రఖ్యాత రాజకీయవేత్త ప్రత్యర్థి గుండెల్లో సింహంలా గర్జించే డేరింగ్ అండ్ డాషింగ్ డైనమిక్ హీరో నిరంతరం ప్రజాక్షేత్రంలో ప్రజల ఆకాంక్షల మేరకు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసేవలకు తమ జీవితాన్ని అంకితం చేస్తున్న నిస్వార్థ సేవకుడు శ్రీరాం చినబాబు (ధనుంజయ) జన్మదిన వేడుకలను పేటలో అభిమానులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందోత్సవాలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. శ్రీరాం చిన్నబాబు జన్మదిన సందర్భంగా అభిమానులు పేటలో భారీ సంఖ్యలో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే కొంతమంది అభిమానులు రోగులకు పేదలకు ఉచిత ఆహార పంపిణీ ఇలా అనేక సేవా కార్యక్రమాలు నియోజకవర్గ పరంగా ఏర్పాటు చేసి తమలో ఉన్న అభిమానాన్ని చూపారు. ఈ విధంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు సానుభూతిపరులు కార్యకర్తలు తమ ప్రియతమ నాయకుడు శ్రీరాం చినబాబు జన్మదిన వేడుకల సందర్భంగా భారీ కేకులను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయన నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో మంచి ఆరోగ్యంతో నిరంతరం ప్రజల సేవకుడిగా ఉంటూ రాజకీయ వేత్తగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటూ అభిమానులు వివిధ దేవాలయాల్లో ప్రార్థనలు జరిపినారు. ఈ విధంగా శ్రీరాం చిన్నబాబు జన్మదిన వేడుకలు పేటలో భారీ ఫ్లెక్సీలతో రంగుల మయంగా మారి ప్రత్యేకతను సంతరించుకుంది.

## శ్రీరామ్ చినబాబు పుట్టినరోజు సందర్భంగా ట్రై సైకిళ్లు పంపిణీ





**జగ్గయ్యపేట :జులై 13 మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త శ్రీరాం ధనుంజయ (చిన్నబాబు ) పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ నివాసం లో తాతయ్య కుమారుడు శ్రీరాం కిట్టు బూదవాడ అల్ట్రాటెక్ బాలాజీ సిమెంట్ కాంట్రాక్టర్స్ గొల్ల గోపి, నవీన్ ఆర్థిక సహకారం తో స్వయం శక్తి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, అభివృద్ధి సంఘంలోని 10 మంది దివ్యాంగులకు మూడు చక్రాల బండ్లు శాసన సభ్యులు తాతయ్య కుమారుడు శ్రీరాం కిట్టు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాం కిట్టు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహాయం చేసిన లొల్లే గోపి, బెంగ్య నవీన్ లను అభినందించారు దివ్యాంగుల అభివృద్ధికి ఎంతగానో పాటు పడుతూ వారికి అన్ని విషయాలలో ముఖ్యంగా ఇలా ఈ కాంటాక్టర్స్‌ని అడిగి వారిని సహాయం అడిగి తీసుకోవడానికి పట్టుదలతో ప్రయత్నం చేసిననియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావుని తాతయ్య ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ గొనె విజయలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి కోటేశ్వరరావు జగ్గయ్యపేట ప్రముఖులు పాల్గొన్నారు.



**శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి సారె సమర్పించిన పెనుగంచిప్రోలు పోలీసులు**



**పెనుగంచిప్రోలు మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం పెనుగంచిప్రోలు ఎస్ఐ సారె సమర్పించారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి సారె సమర్పించిన అనంతరం, దేవస్థానం అధికారులు వేద పండితుల ఆశీర్వచనం, స్వామివారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సిఐ పి.వెంకటేశ్వరరావు దంపతులు, పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ దంపతులు, వత్సవాయి ఎస్ఐ ఉమామహేశ్వరరావు, చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్, పెనుగంచిప్రోలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### జగన్మాత దుర్గమ్మకు ఏపి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సారె సమర్పణ




**విజయవాడ మేజర్ న్యూస్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాతకు ఆషాఢ సారె సమర్పించేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. సుధూర ప్రాంతాల నుండి వందలాది బృందాలు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సారె సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో 200 మంది బ్రాహ్మణ మహిళలు, అర్చక, పురోహిత, యువజన విభాగం ఆధ్వర్యంలో తరలి వచ్చి విద్యాధరపురం రావిచెట్టు సెంటర్ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు నడుమ కాలి నడకన ఇంద్రకీలాద్రికి చేరుకుని అమ్మవారికి సారె సమర్పించారు. జైదుర్గా.. జైజై దుర్గా నామస్మరణ చేస్తూ ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ మాట్లాడుతూ, రెండేళ్లుగా జగన్మాత కనకదుర్గమ్మకు తమ సమాఖ్య తరపున సారె సమర్పిస్తున్నట్లు తెలిపారు. పాడిపంటలు, సిరిసంపదలతో రాష్ట్రం అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఏటా అమ్మవారికి సారె సమర్పిస్తున్నట్లు చెప్పారు. ఎటువంటి ఆటంకం లేకుండా అమ్మవారికి సారె సమర్పించేందుకు తమకు అవకాశం రావడం తమ పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రధాన కార్యదర్శి హెచ్.కె.మనోహరరావు, మహిళా సంఘం అధ్యక్షురాలు కె.కుసుమకుమారి, ప్రధాన కార్యదర్శి కె.సూర్యకుమారి, కల్చరల్ సెక్రటరి గామోజీ అపర్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, ఏ.కొండూరు, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు: ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999